## తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ &
## తెలంగాణ వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ

- 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 10,46,822 మంది వికలాంగులు ఉన్నారు.

- తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ ద్వార వికలాంగుల సర్వతోముఖాభివృద్ధికై దేశములో ఎక్కడా లేని విదంగా వివిధ ఉపకరణములు ఉచితముగా అంద చేయబడుచున్నవి. ఇందులో బాగంగా ఈ క్రింద తెలుపబడిన ఉపకరణములు అంద చేయబడుచున్నవి.

  - ✓ డిగ్రీ మరియు ఆపై కోర్సులు చదువుచున్న శారీరక వికలాంగ విద్యార్థులు విద్యను మెరుగుపరుచుట కొరకు మోటరైజెడ్ వాహనములు
  - ✓ డిగ్రీ మరియు ఆపై కోర్సులు చదువుచున్న వినికిడి లోపము గల విద్యార్థులు విద్యను మెరుగుపరుచుట కొరకు 4G స్మార్ట్ ఫోన్స్
  - ✓ వినికిడి లోపము గల వికలాంగులకు వినికిడి యంత్రములు
  - ✓ కండరాల బలహీనత కలిగిన వికలాంగులకు సులబముగా కదులుటకు బ్యాటరీ వీల్ చైర్స్
  - ✓ డిగ్రీ మరియు ఆపై కోర్సులు చదువుచున్న అంద విద్యార్థులు లాప్ టాప్స్ ద్వార నాణ్యమైన విద్యను పొందుటకు మరియు వృత్తి నైపుణ్యాలను మెరుగు పరుచుకొని తద్వారా ఉపాది అవకాశాలను మెరుగుపరుచుటకు ఉపయోగపడుతుంది
  - ✓ 9, 10 వ తరగతి మరియు ఇంటర్మీడియట్ చదువుచున్న అంద విద్యార్థులకు MP3 మరియు డైసీ ప్లేయర్స్ ద్వార నాణ్యమైన విద్యను పొందుటకు మరియు వృత్తి నైపుణ్యాలను మెరుగు పరుచుకొనుటకు ఉపయోగపడుతుంది.

- ఈ పథకం క్రింద రూ.7.80 కోట్లతో 7481 మంది లబ్దిదారులకు ఉచితంగా సహాయ ఉపకరణాలు అందిచుటకు ఎంపిక చేయడమైనది. ఇందులో భాగంగా ఈ రోజు హైదరాబాద్, రంగా రెడ్డి, మేడ్చల్, వికారాబాద్, యదాద్రి భువనగిరి మరియు నల్గొండ జిల్లాకు చెందిన 500 మంది లబ్దిదారులకు మంత్రులు మరియు అధికారులచే సహాయ ఉపకరణాలు పంపిణీ చేస్తున్నాము.
- తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, వికలాంగుల పెన్షన్ రూ.500/- నుండి రూ.1500/- పెంచడము జరిగినది. ప్రస్తుతం 4,90,518 మంది వికలాంగుల పెన్షన్ పొందుచున్నారు. దీనికి ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ. 880.00 కోట్లు ఖర్చు చేయుచున్నది. దేశములో ఎక్కడా లేని విదంగా, వికలాంగత్వ శాతంతో నిమిత్తం లేకుండా అర్హులైన వికలాంగులందరికి రూ.1500/- పెన్షన్ మంజూరు చేయబడుచున్నది.

- వికలాంగులైన విద్యార్థులకు ప్రీ-మెట్రిక్ మరియు పోస్ట్-మెట్రిక్ ఉపకారవేతనాలు, వివాహ ప్రోత్సాహక బహుమతి పథకము క్రింద వికలాంగులను సకలాంగులు వివాహము చేసుకున్నట్లైతే రూ. 1,00,000/- మరియు ఆర్థిక పునరావాస పథకము క్రింద నిరుద్యోగ వికలాంగులకు గరిష్టంగా రూ.5,00,000 వరకు సబ్సిడి మంజూరు చేయబడుచున్నవి.
- తెలంగాణ రాష్ట్రములో ఇప్పటి వరకు 263 మంది వికలాంగులు ప్రత్యేక నియామకము ద్వారా వివిధ ఉద్యోగాలలో నియమించబడినారు. 2017-18 సం.కు గాను 253 ఉద్యోగ ఖాళీలను వివిధ జిల్లాలలో ప్రకటనలు జారిచేయడమైనది.
- వికలాంగులకు ప్రభుత్వముతో పాటు ప్రైవేటు రంగములోను ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి పథకం క్రింద ఇప్పటి వరుకు 162 మంది వికలాంగులకు ఉద్యోగాలు ఇప్పించడమైనది.
- వికలాంగ విద్యార్థుల కొరకై 18 వసతిగృహములు/సదనాలు మరియు 5 ఆశ్రమ పాఠశాలలు నడపబడుచున్నవి.
- రాష్ట్రములో ఐదు ప్రభుత్వ ఆస్పత్రులలో శారీరక వికలాంగులకు కృత్రిమ పరికరముల తయారి మరియు అమర్చు సదుపాయము కలదు. యమ్.జి.యమ్ ఆస్పత్రి, వరంగల్; జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి, నల్గొండ; జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి, మహబూబ్ నగర్; గాంధీ ఆస్పత్రి, హైదరాబాద్ మరియు నిమ్స్ ఆస్పత్రి, హైదరాబాద్.
- అంధులైన విద్యార్థులకు పాఠ్య పుస్తకములను మరియు అవసరమగు ఇతర పుస్తకములను బ్రెయిల్ లో ముద్రించి ఉచితముగా అందిచబడుచున్నది.
- వికలాంగుల హక్కుల చట్టం, 2016 ను తెలంగాణ రాష్ట్రములో సమర్థవంతముగా అమలు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వపు నియమావళి,2018 ను జారి చేసినది.
- తెలంగాణ ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చే ఆర్థిక, అభివృద్ది సంక్షేమ పథకాలలో ఉన్న రిజర్వేషన్ ను 3% నుండి 5% కి పెంచడం జరిగినది.
- 2 బెడ్ రూమ్ హౌసింగ్ పథకం క్రింద నిర్మిస్తున్న ఇళ్ళ కేటాయింపులలో, వికలాంగులకు 5% రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ జారీ చేయడమైనది.
- వికలాంగుల హక్కుల చట్టం, 2016 సమర్థవంతమైన అమలుకు వికలాంగుల సంక్షేమ శాఖ సంచాలకులను పరిమితమైన న్యాయ అధికారాలుగల స్టేట్ కమీషనర్‌గా నియమించడం జరిగినది.
- నిపుణుల ద్వారా వికలాంగులకు సూచనలు, సలహాలు మరియు కౌన్సిలింగ్ సేవలను అందిచుటకై రాష్ట్ర వనరు కేంద్రం ఏర్పాటు చేయబడినది.
- తెలంగాణ ప్రభుత్వం అన్ని జిల్లాలలోని SC, STల అమానుష నివారణ చట్టం, 1989 అనుసరించి దాఖలైన కేసుల విచారణ చేపట్టు ప్రత్యేక సెషన్స్ కోర్టులను, మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జ్, హైదరాబాదు మరియు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జ్, సైబరాబాద్ లను వికలాంగుల హక్కుల చట్టం 2016 అనుసరించి దాఖలైన కేసులను విచారణ చేయుటకు ప్రత్యేక కోర్టులుగా ప్రకటించినది.

- వికలాంగుల హక్కుల చట్టం, 2016 అనుసరించి కొత్తగా గుర్తించిన వైకల్యాలగల వ్యక్తులకు దృవీకరణ పత్రం జారి చేయుటకు భారత ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి సమగ్ర ఆదేశాలు జారీచేయడమైనది.
- వికలాంగుల హక్కుల చట్టం, 2016 లోని నిబంధనలను పటిష్టముగా అమలు చేయుటకు గాను అన్ని జిల్లాలో జిల్లా కలెక్టర్ అధ్యక్షుడిగా, సాంఘిక, సంక్షేమ, విద్య, వైద్య, రవాణ శాఖల అధికారులతో జిల్లా కమిటీల ఏర్పాటుకై ఆదేశాలు జారి చేయబడును.
- అన్ని ఉన్నత మరియు సాంకేతిక విద్యా కోర్సుల ప్రవేశములలో వికలాంగులకు కేటాయించిన 3 శాతం సీట్లను 5 శాతం పెంచుటకు త్వరలో ఉత్తర్వులు జారి చేయబడుచున్నవి.
- ఉద్యోగాలలో గతములో ఉన్న 3 శాతం రిజర్వేషన్ను 4 శాతం పెంచుటకు త్వరలో ఉత్తర్వులు జారి చేయబడుచున్నవి.

**వివిధ రకాల వికలాంగ వ్యక్తులకు సహాయ ఉపకరణాల పంపిణీ పట్టిక**

| Sl. No. | Item | Cost of Aid (Rs.) | No. of beneficiaries | Total Amount (Rs. in Lakhs) |
|---|---|---|---|---|
| I | Orthopedically Handicapped | | | |
| 1 | Retrofitted Motorized Vehicles | 75000 | 465 | 348.75 |
| 2 | Tricycles, Calipers & Artificial Limbs | 4500 | 247 | 11.12 |
| 3 | Battery Wheelchairs (Muscular Dystrophy) | 50000 | 50 | 25.00 |
| | Total | | 762 | 384.87 |
| II | Visually Handicapped | | | |
| 1 | Laptops (with JAWS Software) | 28000 | 310 | 86.80 |
| 2 | Mp3 Players | 2500 | 704 | 17.60 |
| 3 | Daisy Players | 12000 | 240 | 28.80 |
| 4 | Walking Sticks | 200 | 1010 | 2.02 |
| 5 | Braille Books | 3500 | 300 | 10.50 |
| | Total | | 2564 | 145.72 |
| III | Hearing Handicapped | | | |
| 1 | Hearing Aids (BTE) | 3000 | 2000 | 60.00 |
| 2 | 4G Smart Phones | 8000 | 1712 | 136.96 |
| | Total | | 3712 | 196.96 |
| IV | Mentally Retarded | | | |
| 1 | Teaching & learning material | 15000 | 300 | 45.00 |
| 2 | Wheel Chairs | 6900 | 143 | 9.86 |
| | Total | | 443 | 54.86 |
| | Grand Total | | 7481 | 782.41 |